manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 196 | బుధవారం | 08.01.2025



## బీజేపీ వర్సెస్ పోలీస్..

జనగామ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధర్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమం స్వల్ప ఉద్రిక్తతకు దారి తీసింది. బీజేపీ నాయకులు సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీజేపీ నేతల మధ్య స్వల్ప తోపులాట జరిగి ఉద్రిక్తత చోటు చేసుకుంది. దీంతో పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు.

*- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి*

2 లో



2 లో

### ప్రాజెక్టులను అడ్డుకుంటే

## ఊరుకునేది లేదు

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

### మావోయిస్టులు వనం వీడి..

## జనంలోకి రండి..

- వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పిలుపు



2 లో



4 లో

### పేదల సంక్షేమమే

## ప్రభుత్వ లక్ష్యం

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

General News



# గుండా రాజకీయాలు మానండి

- బీజేపీ ఆఫీస్‌పై దాడి సరికాదు
- బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి గూండా రాజకీయానికి తెర లేపుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి ఆరోపించారు. మరోసారి బీజేపీ పార్టీ నాయకులు, కార్యాలయాలపై దాడులకు పాల్పడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన రాళ్ల దాడిని ఖండిస్తూ మంగళవారం జనగామలో బీజేపీ పార్టీ నాయకులు సీఎం దిష్టిబొమ్మ దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, బీజేపీ నేతల మధ్య స్వల్ప తోపులాట జరిగి ఉద్రిక్తత చోటు చేసుకుంది. పోలీసులు ఆందోళనకారులను చెదరగొట్టారు. ఈ సందర్భంగా దశమంత రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం చేతగాని కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశ్నించిన ఇతర పార్టీలపై దాడులకు పాల్పడుతూ గుండా రాజకీయానికి పాల్పడుతున్నారని, ఇచ్చిన హామీలను మరచి దాడులు చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో ఖండిస్తున్నారని అన్నారు. వారికి రాబోయే రోజుల్లో గుణపాఠం తప్పదన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులకు అడ్డుపడితే ఊరుకోం..

- రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చింది బీఆర్ఎస్
- అధికారం ఉన్నా లేకున్నా అభివృద్ధికి కృషి చేస్తాం..
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- తరిగొప్పులలో లిఫ్ట్ పనులు పునఃప్రారంభం



**తరిగొప్పుల, మన చౌరాస్తా :** నీటి ప్రాజెక్టులకు అడ్డు పడితే ఊరుకునేది లేదు.. బీఆర్ఎస్ పభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని అన్న పూర్ణగా మార్చింది.. బీఆర్ఎస్ పాలనలో ఏం అభివృద్ధి జరిగింది..? ఈ ప్రభుత్వ హయాంలో ఏం జరిగిందో ప్రజలే గ్రహించాలి..? అధికారం ఉన్నా లేకున్నా నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తాను.. నియోజకవర్గంలో ప్రజల కాళ్లు కడిగి నెత్తిన పోసుకున్న తక్కువే.. ప్రజల ఆశీర్వాదం ఎల్లపుడూ ఉండాలి..' అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం తరిగొప్పుల మండలంలో 52 చెరువులకు సాగునీరు అందించేందుకు మొదటి లిఫ్ట్ పునఃనిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ తరిగొప్పుల నుంచి 15 గ్రామాల్లోని ప్రతి చెరువుకు రెండు పంటల్లో కావాల్సిన నీళ్లు వస్తున్నాయంటే జీవితకాలం ఆనందంగా ఉంటుందన్నారు. కొన్ని గ్రామాలకు నీళ్లు కావాలని సంబందించిన రైతులు అడుగుతున్నారు. అందరినీ పిలిపించి అధికారులతో మాట్లాడి నీళ్ల ఇప్పించే బాధ్యత నాదే అన్నారు. అప్పటి సీఎం కేసీఆర్ హన్మకొండ కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు తమ గ్రామాలు ఎత్తు అయినా ప్రాంతంలో ఉంటాయి.. తమ సాగు నీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తాను వివరించానని చెప్పారు. వెంటనే ఆయన స్పందించి సాగు నీటి సమస్య శ్వాశత పరిష్కారం చూపేందుకు రూ.104 కోట్లు మంజూరు చేశారని గుర్తు చేశారు. ఇప్పటికే రెండు లిఫ్ట్ పనులు పూర్తి అయ్యాయి. చెరువుల్లోకి నీళ్లు రావడంతో 70 టన్నుల చేపలు లభ్యం అయ్యాయి. దీంతో మత్సశాఖ సంపద పెరుగింది.. ముఖ్యంగా తండాల్లో కూడా నీళ్లు ఉంటే రెండు పంటలు కాదు మూడు పంటలు పండిస్తారు. ఎక్కడైతే పాయింట్లు అవసరమో అక్కడ తప్పకుండా ఏర్పాటు చేయిస్తానని ఎమ్మెల్యే తెలిపారు. లిఫ్ట్ 1 పనులు వానాకాలం వరకు పూర్తి చేసి నీళ్లు అందిస్తామని అధికారులు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# వనం వీడి జనంలోకి రండి

- మావోయిస్టులకు వెస్ట్ జోన్ డీసీపీ పిలుపు
- మావోల కుటుంబాలకు పోలీసు భరోసా

**జనగామ, మన చౌరాస్తా :** మావోయిస్టు భావజాలాలకు ఆకర్షితులుగా మారి నక్సలైట్లలో కలిసిన తమ పంథాను మార్చుకుని వనం వీడి జనంలోకి రావాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజ మహేంద్ర నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మావోయిస్టు కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ మేరకు జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామానికి చెందిన పందిగొట్టు శారద కుటుంబ సభ్యులను కలిసి సంక్రాంతి పండగ సందర్భంగా నిత్యవసర సరుకుల అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ పందిగొట్టు శారద జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలన్నారు. కుటుంబానికి భరోసాగా నిలవాలన్నారు. లొంగిపోతే ఆమె ఉన్న కేసులన్నీ ఎత్తివేసి, ఉపాధి కలిగించే భరోసా ఇస్తామని హామీ ఇచ్చారు. ఆయన వెంట ఏసీపీ, సీఐ, ఎస్సై ఉన్నారు.



# రాష్ట్రస్థాయి అవార్డు అందుకున్న అందే విజయ్

**చేర్యాల, మన చౌరాస్తా :** మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ విశాఖపట్నం వారు అందించిన తెలంగాణ రాష్ట్రస్థాయి 2024 గురుబ్రహ్మ అవార్డును అందుకున్న జెడ్ పి హెచ్ ఎస్ నాగపురి పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయుడు అందే విజయ్ కుమార్ ను పాఠశాల హెడ్మాస్టర్ ఎలికట్టే ఐలయ్య మరియు ఉపాధ్యాయులుకృష్ణమూర్తి, నిరుపమ, పద్మ, మనోజ్ కుమార్, మాధవి, ప్రకాష్ రెడ్డి, యాదగిరి, స్వర్ణ కుమార్, కనక లింగం, రాజేశ్వరి, ఫాహిమా సుల్తానా, శ్రీధర్, ఉమర్ స్వామి లు ప్రత్యేకంగఅభినందిస్తూ విద్యారంగంలో సామాజిక సేవలో పలు సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు అతనికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



Local News



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## ▪ ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి

**దేవరుప్పుల , మన చౌరాస్తా :** పేదల సంక్షేమం కోసమే లక్ష్యంగా తెలంగాణ పనిచేస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి అన్నారు. దేవురుప్పల మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని 60 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. కల్యాణ లక్ష్మి , షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేదలు, రైతులు, వృద్ధులు , ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.



## ఛాయాసోమేశ్వరాలయంలో వనభోజనాలు

**నల్లగొండ, మన చౌరాస్తా :** పానగల్ లోని ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో హైదరాబాదుకు చెందిన పాదూరి రామ సుందర్ రెడ్డి జ్ఞాపకార్థం అయ్యప్పదీక్షా స్వాములకు, శివ స్వాములకు, భక్తులకు దేవత వృక్షాల కింద వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి పాదూరు కరుణ, ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, కుటుంబ సభ్యులు రవికాంత్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, స్రవంతి, నాగార్జునరెడ్డి, పాదురి రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్వేతా రెడ్డి హరీష్ అర్చకులు అజయ్, ఉదయ్, రుద్రసేనా సభ్యులు ధారా వెంకట్, కాసర్ల శేఖర్ రెడ్డి, హరిబాబు, గుండగోని సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





## క్యాలెండర్ ఆవిష్కరణ

**నల్లగొండ, మన చౌరాస్తా :** సెంటినరీ తెలుగు సెల్ఫ్ సపోర్టింగ్ బాప్టిస్ట్ చర్చి వైఎంసీఏ నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరాన్ని ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలు చేయాలని, తమ ప్రభుత్వం ఎల్లప్పుడు సేవా కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు సహకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో చర్చి సంఘ అధ్యక్షుడు టీఎస్ క్రిస్టఫర్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ సెక్రటరీ పసల శౌరయ్య, వైఎంసిఏ రాష్ట్ర అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, పి యేలీషా, ఆశయ్య, రెవరెండ్ పాస్టర్ ప్రవీణ్ కుమార్, అనంద్ ప్రసాద్,నతనీయెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఖేల్ ఉత్సవ్ క్రీడా పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**చిట్యాల , మన చౌరాస్తా :** భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో ఏబీవీపీ చిట్యాల యూనిట్ వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ఐదు మండలాల జోనల్ స్థాయి క్రీడా పోటీలను మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు.



## మంత్రి కోమటిరెడ్డిని కలిసిన ఝాన్సీరెడ్డి దంపతులు

**హైదరాబాద్, మన చౌరాస్తా :** రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కాంగ్రెస్ పాలకుర్తి ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీరెడ్డి, రాజేందర్‌రెడ్డి దంపతులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం హైదరాబాద్‌లో కలిసిన వారు మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని ఝాన్సీరెడ్డి కోరగా అందుకు ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



## విద్యార్థులకు నగదు పురస్కారం

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం చౌడారం గ్రామంలో గత సంవత్సరం 10వ తరగతిలో మొదటి, రెండవ స్థానంలో ఉత్తీర్ణులైన లక్ష్మణ్, కుమార్ కు చెరుకూరి మౌనిక సంపత్ యాదవ్ దంపతులు నగదు బహూకరించారు. ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాలకు చెందిన విద్యార్థుల చదువుకు ఆర్థిక సమస్యలు అడ్డంకి కాకూడదన్నారు. అలాంటి వారికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో సావిత్రి బాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షుడు యాసారపు కరుణాకర్, ప్రధాన ఉపాధ్యాయులు రమేష్ బాబు, చెరుకూరి సిద్దయ్య, చెరుకూరి యాదయ్య, కారోబార్ ఆగాచారి, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలకిషన్ గౌడ్ జన్మదిన వేడుకలు

**బచ్చన్నపేట,మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లగోని బాలకిషన్ గౌడ్ జన్మదిన వేడుకలు బచ్చన్నపేట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.



# హీరో విశాల్‌కు ఏమైంది..?

యాక్షన్ సినిమాలతో కోలీవుడ్ సినిమా ఇండస్ట్రీలో తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు విశాల్. తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ యాక్షన్ హీరోకు భారీగా అభిమానులున్నారు. కాగా ఇటీవల జరిగిన అతని మదగజరాజ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ కు వచ్చిన విశాల్ ను చూసి అందరూ షాక్ అయ్యారు. బాగా చిక్కిపోయి గుర్తుపట్టలేనంతగా మారిపోయాడీ స్టార్ హీరో. అలాగే వేదికపై వణుకుతూ మాట్లాడారు. దీంతో అభిమానులు తెగ కంగారు పడుతున్నారు. ఈ నేపథ్యంలో విశాల్ తాజాగా ఆస్పత్రిలో చేరినట్లు తెలుస్తోంది. మదగజరాజ సినిమా ఈవెంట్ పూర్తయిన వెంటనే అతను చెన్నైలోని అపోలో ఆస్పత్రిలో చేరినట్లు సమాచారం. ఈ మేరకు అపోలో ఆస్పత్రి వైద్యులు విశాల్ హెల్త్ బులెటిన్ ను కూడా రిలీజ్ చేశారు. 'ప్రస్తుతం విశాల్ ఒక వైరల్ ఫీవర్ తో పోరాడుతున్నారు. అతనికి చికిత్స అందిస్తున్నాం. పూర్తిగా బెడ్ రెస్ట్ తీసుకోవాల్సిన అవసరం ఉంది అంటూ అపోలో ఆస్పత్రి వైద్యులు పేర్కొన్నారు. మరోవైపు విశాల్ లేటెస్ట్ వీడియోలు, ఫొటోలు ఇప్పుడు నెట్టింట తెగ ట్రెండ్ అవుతున్నాయి. వీటిని చూసిన వారందరూ విశాల్ త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నారు. కాగా 12 ఏళ్ల క్రితం షూటింగ్ పూర్తి చేసుకున్న విశాల్ సినిమా మదగజరాజ ఇప్పుడు థియేటర్లలో విడుదల కానుంది. సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. సుందర్ తెరకెక్కించిన ఈ సినిమాలో అంజలి, వరలక్ష్మి హీరోయిన్లుగా నటించారు. సంతానం, సోనూసూద్ కీలక పాత్రలు పోషించారు. సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా మదగజరాజ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. హీరో విశాల్ కూడా ఈ కార్యక్రమానికి హాజరయ్యాడు. కానీ అక్కడ అతనిని చూసి అందరూ షాక్ తిన్నారు. అదే సమయంలో అనారోగ్యంతో బాధపడుతున్నప్పటికీ ప్రమోషన్స్‌కు హాజరై.. సినిమా పట్ల తనకున్న ప్రేమను మరోసారి చాటి చెప్పిన విశాల్ కమిట్‌మెంట్‌ను అందరూ ప్రశంసిస్తున్నారు.



# Varsha
## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

